విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

టేబుల్ టెన్నిస్‌లో మోక్షజ్ఞ ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 5వ తేది నుండి 7వ తేది వరకు గుంటూరులో జరి గిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ టేబుల్ టేనీస్ టోర్నిలో డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థి కె.మోక్షజ్ఞ బాలికల విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించినట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మోక్షజను, కోచ్ ఎస్.కె.గౌస్‌భాషాలను, పాఠశాల సిబ్బంది, పలువురు అభినందించారు.

జిల్లాలో రూ.69.69కోట్ల రుణాలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : బ్యాంకుల నుంచి రుణం పొందడం ప్రజలందరి హక్కు అని, జిల్లాల్లో లోన్‌మేళాలో యూనియన్ బ్యాంకు రూ.38 కోట్లు, స్టేట్ బ్యాంకు రూ.29కోట్లు, ఇండియన్ బ్యాంకు రూ.2.9కోట్లు కలిపి మొత్తం రూ.69.69కోట్ల రుణాలను ప్రజలకు అందిస్తున్నట్లు ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ వారి సహకారంతో మచిలీపట్నంలోని శుభం కళ్యాణ మండపంలో గురువారం మెగా లోన్ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, కలెక్టర్ రాజా బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. ఎవరైనా సమాజంలో ఆర్థికంగా ఎదగాలంటే బ్యాంకుల సహకారం చాలా అవసరమని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వారికి బ్యాంకులు సైతం సానుకూల దృక్పథంతో రుణాలు ఇచ్చి ప్రతి ఒక్కరికి అండగా నిలవాలన్నారు. ఇందులో ఎంఎస్ఎంఈ 110 యూనిట్లు, పీఎంఈజీపీ 34యూనిట్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు 264 గ్రూపులకు, డైరీ ఫాంల ఏర్పాటు చేసుకునేందుకు ఒక 14 మందికి రుణ సదుపాయం, పౌల్ట్రీ వ్యాపారం చేసుకునే ఓ వ్యక్తికి రుణం ఇవ్వడం జరుగుతుందని ఎంపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకట రావు, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామ్కుమార్, ఇండియన్ బ్యాంక్ డిజీయం సుబ్రహ్మణ్యం, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన ఇతర అధికారులు పాల్గొన్నారు.

గాజాపై మారణ హోమం వెంటనే ఆపాలి

విశాలాంధ్ర-గన్నవరం : ఆత్మరక్షణ పేరిట గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం వెంటనే ఆపాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గన్నవరం సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం శనగల సుబ్బారెడ్డి అధ్యక్షతన సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీకి వ్యతిరేఖ పార్టీలతో సీపీఐ పనిచేస్తుందన్నారు. ఈడీ, సీబీఐను తమ చేతుల్లో పెట్టుకుని తమకు వ్యతిరేక పార్టీలపై దాడులు చేయిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగిస్తున్న వైసీపీని 2024 ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య మాట్లాడుతూ ప్రతినెలా గ్రామ శాఖల సమావేశం ఏర్పాటు చేసి, నేడు జరుగుతున్న రాజకీయ పరిమాణాలు వివరించాలని సూచించారు. పార్టీలోకి యువకులను తీసుకురావాలని, యువజన సంఘాలు ఏర్పాటుచేసి, మహిళ సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా సంఘాల మహాసభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, సీపీఐ నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, పెద్దు వెంకటరత్నం, గొంది శోభనాచలపతిరావు, శనగల సుబ్బారెడ్డి, ఎం సాంబయ్య, బండారు లక్ష్మయ్య, కె విజయారావు, చాంగంటిపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన: ఏ రాష్ట్రంలో కూడా చేయనటువంటి సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుంది అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జగన్ మంచి పరిపాలన అందిస్తుంటే ఓర్వలేని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ దుష్ట పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. పెడన పట్టణంలో వైఎస్సార్సీపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే (వైఏపీ నీడ్స్ జగన్)' కార్యక్రమం నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం అవసరమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు, అభివృద్ధిలోనూ ముందున్నామనే నిజం ప్రజల్లోకి తీసుకువెళ్లందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. ప్రతి సచివాలయ పరిధిలో అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, కాపు నేస్తం, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, ఇళ్ల స్థలాలు ఎంతమందికి ఇచ్చామని డిస్ప్లేలో చేస్తామని ఆయన వివరించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మళ్లీ జగన్ ముఖ్యమంత్రిగా గెలుస్తారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో పెడన్న నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని, మళ్లీ గెలిచేది తానేనని జోగి రమేష్ ధీమా వ్యక్తం చేశారు

కలెక్టరేట్, బీచ్‌ను...
సుందరంగా తీర్చి దిద్దాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్, కలెక్టర్ బంగ్లా మంగినపూడి బీచ్ లను సుందరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వాస్తుకళ (ఆర్కిటెక్చర్)నిపుణులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులు, ప్రణాళిక వాస్తు గల విద్యాలయం, విజయవాడ బృందంతో సమావేశమై కలెక్టరేట్, కలెక్టర్ బంగ్లా, మంగినపూడి బీచ్ల అభివృద్ధిపై సమీక్షించారు. కలెక్టర్ బోర్డుపై కలెక్టర్ బంగ్లా, కలెక్టరేట్, మంగినపూడి బీచ్ చిత్రాలు గీసి ఎలా అభివృద్ధి పరచాలో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ బంగ్లా, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం, మంగినపూడి బీచ్ లు ఈ మూడు ప్రాంతాలను తక్కువ ఖర్చుతో ప్రకృతి రమణీయంగా సుందరంగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఇందుకోసం తక్కువ ఖర్చు అయ్యేవిధంగా మాస్టర్ ప్రణాళికను తయారుచేసి ఇవ్వాలన్నారు. ముఖ్యంగా కలెక్టర్ బంగ్లా 1826వ సంవత్సరం నాటిదని ఈ భవనం మన వారసత్వ సంపదని, ఆ పురాతన కట్టడానికి ఎటువంటి దెబ్బ తగలకుండా యధాతథంగా ఉంచుతూ పటిష్ట పరిచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యాటకుల కోసం భద్రత సిబ్బందిని, వారికోసం గదిని ఏర్పాటు చేయాలన్నారు. సముద్రం అలలను చూడడానికి వీలుగా సుందరాకృతి కలిగిన స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రణాళిక వాస్తు కళా విద్యాలయం, విజయవాడ సహాయ ఆచార్యులు డి శ్రీనివాస్, సిహెచ్ కార్తీక్, జి షణ్ముఖ ప్రియ, ప్రాజెక్ట్ మానిటరింగ్ పిడి కెవి రావు, పర్యాటకశాఖ మేనేజర్ రామ్ లక్ష్మణ్, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాస్, రమణరావు, ఉద్యాన అధికారి తదితరులు పాల్గొన్నారు.

'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో 'బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం గురువారం నిర్వహించారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేశారు. మహాశక్తి పథకాలు, అన్నదాత సుఖీభవ, యువగళం నిధి, ఇంటింటికీ మంచినీరు, బీసీ రక్షణ చట్టం గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు పేదల కోసం, పేదల కడుపు నింపడం కోసం చంద్రబాబు తెచ్చిన అన్న క్యాంటీన్లు, పండుగలకు కానుకలు, పెళ్లి కానుకలు వంటి పథకాలు అమలు చేశారు. అలాంటి పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి పేదల మనీషా అని ప్రశ్నించారు. పేదవాడు బాగుండాలన్నా, కడుపు నిండా అన్నం తినాలన్నా చంద్రబాబు అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. జగన్ రెడ్డిని గద్దె దించి రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరావు మండల కార్యదర్శి వీరంకి తులసీదాసు,గ్రామ పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి చిన వెంకటేశ్వరావు, గ్రామ కార్యదర్శి బండి శివబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వీర్ల నరేష్, జనసేన గ్రామ అధ్యక్షులు ఏనుగు వెంకట రత్నం గారు,మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురారి నాగరాజు,, మేడిశెట్టి వీరాస్వామి, కొణతం వీరయ్య, మేడిశెట్టి నాగేశ్వరావు, నాగులపాటి శివకృష్ణ, కుక్కల చిన బసవయ్య, మాగంటి పెద్ద సుబ్బారావు పాల్గొన్నారు.

మేథో సంపత్తి హక్కులు దక్కించుకున్న రామినేని

విశాలాంధ్ర-విజయవాడ : అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కామర్స్ , బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రామినేని శివరామ్ ప్రసాద్ మరో నూతన ఉత్పత్తిపై మేథో సంపత్తి హక్కులను దక్కించుకున్నారు. ఇప్పటికే వినూత్న అంశాలపై నాలుగు పేటెంట్లు పొందిన అచార్య రామినేనికి ఇది ఐదవది. ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్‌ను ఉపయోగించి ఉద్యోగి సామర్థ్యం, ఉత్పాదకతను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో ఈ స్మార్ట్ మానిటరింగ్ పరికరాన్ని రూపొందించారు. పేటెంట్లు, డిజైన్ల చట్టం, 2000 నిబంధనలను అనుసరించి దీనికి భారత ప్రభుత్వ మేథో సంపత్తి హక్కుల పేటెంట్ కార్యాలయం పేటెంట్‌ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా అచార్య రామినేని మాట్లాడుతూ ప్రత్యేకించి రిమోట్ ఏరియాలో పనిచేసే ఉద్యోగికి సంబంధించిన ఉత్పాదకను ఎప్పటి కప్పుడు లెక్కించేందుకు ఈ స్మార్ట్ డివైజ్ ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగికి సంబంధించిన డేటా, చేయవలసిన ఉత్పాదకతలకు సంబంధించిన అంశాలను ఐఓటి విధానంలో ముందుగానే కంప్యూటర్ సిస్టమ్స్‌కు అనుసంధానం చేయటం ద్వారా గణనీయమైన ఫలితాలను రాబట్టవచ్చున్నారు. అయా సంస్థల సీఈఓలు జీపీఎస్ విధానాన్ని రిమోట్ ఏరియాలో పనిచేసే ఉద్యోగికి అనుసంధానించటం ద్వారా ఎప్పటి కప్పుడు పూర్తి సమాచారాన్ని పొందగలుగుతారన్నారు. ఈ క్రమంలో ప్రతిచోటా తెలివైన ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం కల్పించి కార్మికుల ఉత్పాదకతను పెంపొందించమే కాక, సమాజాన్ని మరింత ప్రభావవంతంగా మార్చగలుగుతామని అచార్య రామినేని శివరామ ప్రసాద్ తెలిపారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వలోనే జిడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో గురువారం "నేషనల్ లీగల్ సర్వీస్ డే"సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కార్మికుల హక్కులు చట్టాలు పై ఆ న్యాయస్థానం న్యాయమూర్తి పి. రాజన్ ఉదయ్ ప్రకాష్ ప్రసంగించారు. అనాధరైజుడ్(అసంఘటిత) సెక్టార్ ద్వారా జీవనం కొనసాగించే కార్మికులందరికీ సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమావేశంలో న్యాయస్థానం పర్యవేక్షకులు శివయ్య, మొవ్వ బార్ అసోసియేషన్ పాలకమండలి సభ్యులైన పులి శ్రీనివాసరావు (అధ్యక్షుడు), కొల్లూరు రామాంజనేయులు (ప్రధాన కార్యదర్శి), కూరేటి శ్రీ వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు), మోపిదేవి ద్వారకానాథ్ (సహాయ కార్యదర్శి), కల్చరల్ మరియు స్పోర్ట్స్ కార్యదర్శితుతారం ప్రసాద్, మహిళా కార్యదర్శి మారం సరస్వతి, కోశాధికారి శ్రీపతి బాలసుబ్రమణ్యం, గ్రంథాలయ సెక్రెటరీ పోతుల వెంకట శివ శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు,, కక్షిదారులు పాల్గొన్నారు.

దేవతా విగ్రహాల పునః ప్రతిష్ట

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలం వెంకట రాఘవపురంలో గంగానమ్మ, పోతురాజు విగ్రహాల పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టీడిపి నాయకుల వెనిగండ్ల రాము గురువారం పాల్గొన్నారు. పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వెనిగండ్ల రాము అమ్మవార్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివలక్ష్మణ, పల్లి శీను, రొంగల రంగారావు, కొల్లి వెంకటేశ్వరరావు, రెడ్డి సాంబశివరావు, వద్రి రంగారావు, పెంట రంగారావు, కొల్లి వెంకటేశ్వరావు, అల్లి వెంకటేశ్వరరావు, గొర్రెల శ్రీనివాసరావు, కొల్లి సాంబశివరావు, పురిపురెడ్డి సత్యనారాయణ, పెంట రవీంద్రరావు పెంట నాగేశ్వరరావు గొర్ల జనార్ధన్‌రావు, నెక్కటి జగన్, అక్కినేని వెంకటరత్నం, మెరుగుమాల శివలక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు నగదు బహుమతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి మలబార్ గోల్డ్ డైమండ్స్ విజయవాడ వారు స్థానిక లేడి యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 45 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.4 లక్షల బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల విద్య కోసం కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాయని, అవి వినియోగించుకోవాలని అన్నారు. మహిళా శక్తికి ఆకాశమే హద్దు అని, దేశ రాష్ట్రపతి మహిళ కావడం అందుకు నిదర్శనం అని అన్నారు. అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ అయినంపూడి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ప్రతి సంవత్సరం తమ విద్యార్థులకు సాయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నస్ని, అధ్యాపకులు రాంబాబు, సురేష్, సాజిదా సుల్తానా, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

గొకరకొండ చిరువ్యాపారులకు ఇన్సూరెన్స్

విశాలాంధ్ర-గుడివాడ : గొకరకొండ బలరామ్ తన తండ్రి జ్ఞాపకార్థం ఫ్రూట్స్ అమ్మకాలు నిర్వహించే వారికి చిన్నకారు డ్రైవర్లకు ఇన్‌స్రెన్స్‌ను కట్టాడం అభినందనీయమాని వైసిపి జిల్లా నాయకులు మండలి హనుమంతరావు అన్నారు. గురువారం స్థానిక ముగ్గు బజార్‌లోని గొకరకొండ బలరామ్ కార్యాలయంలో ఈ మేరకు మండలి హనుమంతరావు ఇన్స్‌రెన్స్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బలరామ్ తండ్రి గోకరకొండ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సుమారు 500 మంది ఫ్రూట్ మార్కెట్ కార్మికులకు, చిన్నకారుల స్టాండ్ యూనియన్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వల్లభనేనికి రావి పరామర్శ

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి నాయకులను గురువారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా అయనను స్థానిక నాయకులతో కలిసి రావి పరామర్శించారు. గుడ్లవల్లేరు గ్రామ టిడిపి నాయకలు వల్లభనేని వరప్రసాద్(బుడ్డిబాబు) సతీమణి వల్లభనేని విజయలక్ష్మి మృతి చెందడంతో రావి టిడిపి నాయకులతో కలసి కుటుంబాన్ని పరామర్శించారు.

న్యాయ సేవాధికారాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- నిరుపేద ప్రజలు న్యాయస్థానంలో సత్వరన్యాయం పొందాలనే ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానం న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పటు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఈ సుధాకర్ రావు అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పరిదిలోని మల్లేశ్వరం గ్రామ సచివాలయం నందు న్యాయ ఙ్ఞిన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి ఈ సుధాకర్‌రావు మాట్లాడుతూ నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకుని కోంతమంది డబ్బులను అధిక వడ్డీలకు ఇస్తు కాళీ స్టాంపు పేపర్లపై సంతకాలు చేయించుకుని ఇబ్బందులు పెడతారని ,మీరు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి పూర్తి చేసిన స్టాంపు పేపర్లపై మాత్రమే సంతకాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాళ్ల శ్యాం బాబు, ఇల్లూరి రాయుడు, తమ్మన సురేష్, కోర్టు సిబ్బంది యామిని, ఏఎస్ఐ మురళి, కార్యదర్శి శివకుమారి పాల్గొన్నారు.

'పల్లెకు పోదాం' విజయవంతం చేయండి : ఎంపీడీఓ రమణ

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో రమణ అన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పల్లేకుపోదాం కర్యక్రమంపై గ్రామ, మండల స్థాయి అధికారులతో అవగాహన కారాక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారానికి హామీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన అదేశాలు మేరకు స్పెషల్ సెక్రెటరీ భరత్ గుప్తా(ఐఎఎస్)తో స్వయంగా సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు సత్యవాడ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో స్పెషల్ సెక్రటరీతో చర్చలు సుదీర్ఘంగా జరిగాయి అన్నారు. ముఖ్యంగా బ్రాహ్మణ కార్పొరేషన్ పనితీరు,బడ్జెట్,పథకాలు అమలు, పౌరహిత్యం బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించడం, వేదవ్యాస స్కీం అమ్మవడి ద్వారా అమలుపర్చుట, బ్రాహ్మణ భవనానికి భూమి కేటాయింపు, అలాగే అర్చకులకు సంభందించి ధూపదీప నైవేద్యం సొమ్ము పెంపుదల మొదలైన సమస్యలు పై విస్తృతంగా చర్చించడం జరిగింది.అనంతరం ఆయన స్పందించి అన్ని ముఖ్యమంత్రికి సవివరంగా వివరించి అతి త్వరలో అన్ని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈయన వెంట గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహ మూర్తి, తెలికేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, పురాణం శేషు తదితరులు ఉన్నారు.

బస్సుయాత్రకు తరలిన జనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ప్రవేశపెట్టి ప్రజల ముందుకు నడిపిస్తున్న బస్సు యాత్ర గురువారం పామర్రు సెంటర్కు చేరుతున్న సందర్భంలో మండలం నుంచి అధిక సంఖ్యలో, అనేక వాహనాలలో తరలి వెళ్లినట్లు ఎంపీపీ గోగం సురేష్ గురువారం తెలిపారు.

భట్ల పెనుమర్రులో గంగానమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో గురువారం గంగానమ్మ విగ్రహ ప్రతిష్ట, పోతురాజు స్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోమంగళ వాయిద్యాలు, పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడినయాదవ సంఘం నాయకుల సహాయ సహకారాలతో కొనసాగిన ఈ పునఃప్రతిష్టా కార్యక్రమాన్ని ఆగమ సలహాదారు పరాశరం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ గ్రామానికి చెంది ఉభయ తెలుగు రాష్ట్రాలలో సైతం స్థిరపడిన కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా కళాకారులతో నిర్వహించిన డప్పు వాయిద్య విన్యాసాలు అబ్బురుపరిచాయి. పునః ప్రతిష్ట కార్యక్రమం అనంతరం రెండు వేల మందికి పైగా అన్నదాన సమారాధన నిర్వహించారు.

'రోడ్డు రవాణా భద్రతపై అవగాహన సదస్సు'

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : స్థానిక హనుమాన్‌జంక్షన్ శ్రీచైతన్య పాఠశాలలో గురువారం రోడ్డు రవాణా భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోతున్నారు. నిర్లక్ష్యంగా ప్రయాణం చేయుటం, నిబంధనలను పాటించక పోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అవగాహన కోసం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా రోడ్డు రవాణా భద్రత అనగావన సదస్సును ఏర్పాటు చేశామని హెచ్ఎం వి.రాజేష్ తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. నేటి కాలంలో అందరూ నిర్లక్ష్యభరితంగా ప్రయాణం చేస్తున్నారని, తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని, నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించమని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఎ.జి.యం పార్థసారథిగారు. అకడమిక్ కో- ఆర్డినేటర్ ఉదయ భాస్కర్ గారు,సి బ్యాచ్ ఇన్చార్జి మురళీ, డీన్ రహీమ్, రమణ, ప్రైమరీ ఇన్చార్జి చిన్న రంగ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి రత్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం చేసి రక్షణ కల్పించండి!



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తన వ్యాపార అవసరాలు కోసం ఇంటిని తనఖా పెట్టి 14 లక్షలు అప్పు తీసుకొని తిరిగి 10 లక్షలు చెల్లించినా తనకు తెలియకుండా తన ఆస్తిని కోటి రూపాయలకు అమ్మేశారని ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పింద్రాల పుల్లయ్య ఆరోపించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ వెల్ఫెర్ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వం నుండి భూములు లీజుకు తీసుకుని చేపల చేరువులు చేసే వాడిని అయితే వ్యాపార అవసరం కోసం 2015లో గుండెపు చంద్రశేఖర్ అనే వ్యక్తి వద్ద నుంచి తన ఆస్తి తాకట్టు పెట్టి 14 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నానని అన్నారు.అనంతరం అతికొద్ది సమయంలోనే 10 లక్షలు తిరిగి చెల్లించాలని తెలిపారు. కేవలం నాలుగు లక్షల రూపాయలు మాత్రమే బాకీ ఉన్నానని అన్నారు. తనకు డబ్బులు ఇచ్చే సమయంలో తన నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకొని ఆస్తిని తన పేరున రాయించుకున్నారని ఆరోపించారు. 10 లక్షలు ఇచ్చిన తరువాత తనకా పెట్టిన ఆస్తి కాగితాలను తనకు ఇవ్వాల్సిందిగా కోరామని అలాగే ఇవ్వాల్సిన బకాయి 4 లక్షలకు సంబంధించి పది ప్రామిసరీ నోట్లు ఇచ్చా అన్నారు. తన ఆస్తి కాగితాలు కనిపించడం లేదని అబద్ధాలు చెబుతూ వచ్చారన్నారు. ఇంతలో కరోనా రావటంతో మరింత అలస్యం చేశారన్నారు. ప్రస్తుతం తనకు తెలియకుండా తన ఆస్తిని వేరే వ్యక్తికి కోటి రూపాయలకు విక్రయించారన్నారు. విషయం తెలిసి పోలీస్ కమిషనర్ ఫిర్యాదు చేయటంతో పాటు కోర్టుకు సైతం వెళ్ళామన్నారు.కాని చంద్రశేఖర్ మనుషులు రాత్రి సమయాల్లో ఫోన్ చేసి బెదిరించటం ఇష్టం వచ్చినట్లు బూతులు తీడుతున్నారని దాంతో తన కుటుంబ సభ్యులు భయపడుతున్నారన్నారు.వారివల్ల తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని న్యాయం చేయాల్సిందిగా హెూంమంత్రిని,పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో జయరాజ్ మాదిగ పాల్గొన్నారు.

రైల్వేలో రికార్డు స్థాయిలో ఉద్యోగ నియామకాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగ కల్పనలో భారతీయ రైల్వేలు ప్రపంచంలో కెల్లా ఒకటైన అతిపెద్ద సంస్థ. ఇటీవలి కాలంలో సిబ్బంది నూతన నియామకం కోసం అనేక చర్యలను చేపట్టింది. గడచిన 9 సంవత్సరాలలో రైల్వేలోని వివిధ విభాగాలలో దాదాపు 4,99,000 మంది అభ్యర్థుల నియామకం ద్వారా వార్షిక సగటు 50,000 కంటే అదనపు సంఖ్యలో నియామకాలను చేసింది. వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఇది చాలా ముఖ్యమైన ప్రక్రియ,రెండు సంవత్సరాలలో దేశం కోవిడ్-19 మహమ్మారికి గురైనప్పటికి ఈ నియామకాలను చేపట్టడం మాములు విషయం కాదు.వాస్తవానికి భారతీయ రైల్వేలు డిసెంబర్ 2020 నుండి జూలై 2021 మధ్య కొత్త అభ్యర్థులను నియామకం చేయడానికి ప్రపంచంలోనే అతిపెద్ద కంప్యూటర్ ఆధారిత పరీక్ష (ఆన్ లైన్) నిర్వహించడం ద్వారా ఈ ఎంపిక ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకతను సాధించింది. ఈ ఎంపికలో దేశంలోని 402 నగరాల్లోని 1,277 కేంద్రాల్లో దాదాపు 2.3 కోట్ల మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇంతేకాకుండా అభ్యర్థులందరికీ సముచిత అవకాశం కల్పించేందుకు 15 భాషల్లో పరీక్షలు నిర్వహించారు.

'పల్లెకు పోదాం'పై సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన తీరును గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజలకు వివరించేందుకు పల్లెకు పోదాం కార్యక్రమం ఈనెల10 వ తేదీ నుండి 22వ తేదీ వరకు 8 సశివాలయాలలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి 4 సంవత్సరములలో జరిగిన అభివృద్ధి విషయం ప్రజలకు వివరించేందుకు మండలంలోని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి పంచాయతీ సిబ్బందికి గురువారం సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఓపిఆర్డి సాగర్ రాణి, పంచాయతీ కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాస్, నరేష్, గ్రేడ్ 1, గ్రేడ్ 5, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

నేటి పెన్షనర్ల సదస్సు జయప్రదం చేయాలి

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి : తాడి పైడియ్య

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): అర్హులైన వారందరికీ ఒక ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ పెన్షన్ ఇవ్వాలని కోరుతూ 10న జరగబోయే సదస్సులో అందరూ పాల్గొనాలని కరపత్రాల పంపిణీ చేశారు. సీపీఐ 50వ డివిజన్ కమిటీ పలు వీధులలో కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యవర్గ సభ్యులు తాడి పైడయ్య మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతువు, పెన్షన్లను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాలని, దివ్యాంగుల పెన్షన్ రూ.3 వేల నుండి రూ.7 వేలకు పెంచాలని కోరుతూ 10వ తేదీ శుక్రవారం హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగే అర్హులైన పెన్షన్‌దారుల సదస్సులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 50వ డివిజన్ సహాయ కార్యదర్శి పిట్ట అప్పారావు, మోకా దుర్గారావు, సయ్యద్ అకీం, పోలాసి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నేడు సామాజిక పింఛన్‌దారుల రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ : నేడు నగరంలోని హనుమంతరాయ గ్రంథాలయంలో సామాజిక పింఛన్ దారుల రాష్ట్ర సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు పింఛన్‌దారులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపు మేరకు పార్టీ నాయకులు గురువారం నగరంలోని వివిధ డివిజన్‌లలో కరపత్రాలు పంపిణీ చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగ్‌నగర్ ప్రాంతంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురవుతున్న ట్రాంజెండర్స్ సమస్యలపై సామాజిక పింఛన్‌దారుల సదస్సులో చర్చించటం జరుగుతుందన్నారు. కండ్రికలో నివాసం ఉంటున్న ట్రాంజెండర్స్‌ను సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సదస్సులో వారి సమస్యను చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లింగాబత్తుల శివకుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. వాంబేకాలనీలో జరిగిన ప్రచార కార్యక్రమంలో సీపీఐ 60వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు మాట్లడుతూ వృద్ధులు వితంతువులు చేనేత, కల్లుగీత, మత్స్య, కళాకారుల ఒంటరి మహిళ పింఛన్స్లు నెలకు 6000 రూపాయలు పెంచాలని. విభిన్న ప్రతిభావంతులు పింఛన్ నెలకు 3000 నుండి 7000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు.

11న మౌలానా అబుల్ కలాం జయంతోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈ నెల 11వ తేది స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలకు సీఎం వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న అబుల్ కలాం జయంతి ఉత్సవాల ఏర్పాట్లును కలెక్టర్, జేసీ డా.పి.సంపత్‌కుమార్, వీఎంసీ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు దాదాపు 5 నుండి 6 వేల మంది ముస్లిమ్ మైనార్టీ వర్గాలు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అబుల్ కలాం జయంతిని పురస్కరించుకుని విశిష్ట ప్రతిభ కనపర్చిన వారిలో ఎంపిక చేసిన ఒకరికి జాతీయ పురస్కారం, 8 మందికి అబుల్ కలాం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, 78 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, 78 మందికి ఉత్తమ విద్యార్థి అవార్డులు సీఎం చేతుల మీదగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి డైరెక్టర్ షేక్ మస్తాన్‌వలి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి షాషిఉన్నీసాబేగం, ట్రాన్స్‌కో ఇఇ సుధాకర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డ్రైయిన్‌లో పడి బాలుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ పాత ఆర్ఆర్‌పేటలో డ్రైయిన్‌లో పడి ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆర్ఆర్‌పేటకు చెందిన షర్మీలా, సుభానీలకు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు. సుభానీ వెల్డింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నారు. నాల్గవ సంతానం కలిగిన సులేమాన్ అష్రఫ్(5) ఆర్‌సీఎం స్కూల్‌లో 1వ తగరతి చదువుతు న్నాడు. ఆరోగ్యం బాగలేక ఈనెల 8వతేదీన ఇంటి వద్ద ఉన్నాడు. ఇంటి వద్ద పిల్లలతో ఆడుకున్నాడు. బయట ఆడుకుటున్న బాలుడు ఎంతసేప్పటికి రాకపోయేసరికి చుట్టు పక్కల వెతికారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసునమోదు చేశారు. ఈనెల 9వతేదీన ఇంటి సమీపంలో ఉన్న కాలువలో పోలీసుల సహాయంతో వెతికారు. చెత్తకుప్పులో రెండు చేతుల కనబడే సరికి వెంటనే బాలుడిని పైకి తీసారు. బాలుడు అప్పటికే మృతి చెందాడు. బాలుడిని చూసిన విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని స్థానికులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం పసివాడి ప్రాణాన్ని బలి తీసుకుందని పేర్కొన్నారు. బాలుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. డ్రైనేజీలపై మూతలు ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృత్యుకుహారంలా ఆర్ఆర్‌పేట అవుట్ ఫాల్ డ్రైయిన్

ఓల్డ్ ఆర్ఆర్‌పేట అవుట్ ఫాల్ డ్రైయిన్ మృత్యుకుహారంలా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. డ్రైయిన్‌లో పడి మృత్యువాత పడ్డ బాలుడి కుటుం బాన్ని పరామ ర్శించి, బాలుడి భౌతికాయాన్ని శంకర్. కోటేశ్వరరావు సందర్శించారు. వించిపేట నైజంగేట్ నుంచి ఓల్డ్ ఆర్ఆర్ పేటలో బుడమేరలో కలిసి అవుట్ ఫాల్ డ్రైయిన్ ప్రాణాంతకంగా మారిందన్నారు. పాలకుల నిర్లక్ష్యం, కార్పొరేషన్ అధికారుల బాధ్యత వలన నీరు డ్రైయిన్‌లో నీరు నిలిచి పోయి డ్రైయిన్‌లో సరైన విధంగా పోడికలు తీయకపోవడం వలన కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం వలన బాలుడి మృతి చెందడం జరిగిందన్నారు. దీనికి నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడం దారుణమన్నారు. మృతి చెందిన బాలుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా అవుట్ ఫాల్ డ్రైయిన్‌పై మెష్ ఏర్పాటు చేయాలని పసి ప్రాణాలను కాపాడాలన్నారు. సందర్శించి వారిలో నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి సయ్యద్ బాబు, తదితరులు ఉన్నారు.

పాలకుల నిర్లక్ష్యానికి పసివాడి మృతి : బేగ్

పశ్చిమ నియోజకవర్గం రాజరాజేశ్వరిపేటలో పసివాడి మృతి పాలకుల నిర్లక్ష్యం వలనే జరిగిందని, టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. గురువారం అష్రఫ్ తల్లిదండ్రులను ఆయన పరామర్శించారు. ఇంటివి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పాడు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పోస్టుమార్టం పూర్తి చేసి బాడీ కుటుంబం సభ్యులకు ఇవ్వాలని కోరారు. పాలకులు నిర్లక్ష్యంగా ప్రహరీ గోడ నిర్మించకుండా వదిలేయటం మూలాన మంచి భవిష్యత్ ఉన్న చిన్న ప్రాణం బలైందని, ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రాజరాజేశ్వరి పేట ఉన్నటువంటి అవుట్ పాల్ డ్రైనేజీ వెంబడి రక్షణ గోడలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో డివిజన్ అధ్యక్షులు సందక సురేష్, ప్రధాన కార్యదర్శి పెద్దినా శ్యాంసుందర్, దనేకుల హరికృష్ణ యూనిట్ ఇంచార్జి బడేషా, లక్కు శాంతి, గొలగని అప్పలనాయుడు, జిల్లా కార్యాలయ కార్యదర్శి సరిపల్లి రాధాకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు సుభాసి సరిత, మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీఆర్ బాండ్ల పరిశీలన

-కమిషనర్ నేతృత్వంలో జరిగిన మొదటి మీటింగ్
-కమిటీ ముందుంచిన 15 ప్రతిపాదనలు
-ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీడీఆర్ బాండ్స్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం వీఎంసీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టీడీఆర్ బాండ్స్‌పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీ చైర్మన్ వీఎంసీ కమిషనర్, రాజమండ్రి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ వల్లి, సెంట్రల్ తహసిల్దార్ వెన్నల శ్రీను, నార్త్ తాసిల్దార్ ఎం.మాధురి, ఈస్ట్ తాసిల్దార్ తాసిల్దార్ వెంకట రామయ్య, వెస్ట్ తాసిల్దార్ వెస్ట్ జాహ్నవి, వీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ డీ.వెంకటలక్ష్మి, గాంధీనగర్, గుణదల, పటమట జాయింట్ సబ్ రిజిస్టర్‌లు ప్రసాద్, కృష్ణ ప్రసాద్, శ్రీచైతన్య, ఏపీ పీఆర్‌డీఏ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఎం.వెంకట సుబ్బయ్యతో ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రతిపాదించిన 15 అభ్యర్థనలను కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో పరిశీలించిన తరువాత మాత్రమే తదుపరి సమావేశంలో సిఫార్సు చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, డీసీపీ జుబిన్ సిరెన్ రాయ్, టీపీబీఓ వసిం బెగ్ పాల్గొన్నారు.

ఓట్ల నమోదుపై దృష్టిపెట్టండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రత్యేక సంక్షిప్త సవరణ(ఎస్ఎస్ఆర్)-2024లో భాగంగా జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్న నేపథ్యంలో దరఖాస్తుల పరిష్కారం, ఆన్‌లైన్‌లో డేటా నమోదు ఖచ్చితంగా ఉండేలా చూడాలని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు హెచ్చరించారు. ఎస్ఎస్ఆర్-2024తో పాటు రానున్న సాధారణ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రణాళిక(డీఈఎంపీ) రూపకల్పనపై కలెక్టర్ గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత స్వచ్ఛంగా, దోష రహితంగా తుది ఓటర్ల జాబితా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. చిన్నచిన్న పొరపాట్లకు కూడా తావులేకుండా నిబద్ధతతో, చిత్తశుద్ధితో ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలక భాగస్వాములు కావాలని, నిర్దిష్ట గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. రీవెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి మరణించిన వారి ఓట్ల తొలగింపులో నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. రానున్న సాధారణ, అసెంబ్లీ ఎన్నికలకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికతో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో, సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలో పొందుపర్చాల్సిన ప్రతి అంశంపై పూర్తి స్థాయిలో కసరత్తు చేయాలన్నారు. రూట్లు వారీగా ఎన్నికల సిబ్బందిని, సామగ్రిని తరలించేందుకు అవసరమైన వాహనాల ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ డా. ఎస్.సంపత్‌కుమార్ వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్‌వోలు ఎస్‌వీ.నాగేశ్వరరావు, పీ.సాయిబాబా, కే.మాధవి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల భవనాలను గుర్తిస్తున్నాం

రానున్న సాధారణ ఎన్నికలకు జిల్లాలో నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటుకు అనువయిన భవనాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లాలో నిర్వహించే ఎన్నికలకు చేపట్టే ముందుస్తు చర్యల్లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుకు భవనాల పరిశీలనలో భాగంగా గురువారం కలెక్టర్, జేసీ డా.పి.సంపత్ కుమార్, వీఎంసీ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ ఇబ్రహీంపట్నం నిమ్రా ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహించిన ఎన్నికలయిఱ పెనమలూరు మండలం కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల భవనాల్లో కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాల విభజన అనంతరం ఏర్పడిన ఎన్‌టీఆర్ జిల్లాలో నిర్వహించనున్న ఎన్నికలకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 1781 పోలింగ్ స్టేషన్లున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎస్‌వీ.నాగేశ్వరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాసరావు, నిమ్రా విద్యా సంస్థల డైరెక్టర్ డా.నారాయణ మూర్తి, ప్రిన్సిపల్ అక్బార్ ఖాన్ పాల్గొన్నారు.

PEOPLES MUTUALLY AIDED
CO-OPERATIVE CREDIT SOCIETY LTD
REG NO AMC/KNA/DCO/2013/44
D.No.33-12-9, Boyapativari Street, Seetharampuram, Vijayawada, NTR District, Andhra Pradesh-520002

NOTICE

Notice is hereby given to the Members of the Peoples Mutually Aided Co-Operative Credit Society Ltd.,Reg No AMC/KNA/DCO/2013/44 to attend the General Body Meeting to be held on 02-12-2023 at 5:00PM at PB SIDDHARTHA ARTS & SCIENCE COLLEGE, MOGALARAJAPURAM, VIJAYAWADA -10, to discuss the given below Agenda.

AGENDA

1. To read and confirm the minutes of 10th Annual General Body Meeting held on 26-08-2023.
2. Approval for Amendments to Bye-Law No. 1(ii), 7, 18(a), 42(V), 43(a)(d)(l), 46(A), 51(A).
3. Any other matter with the permission of the chair.

(By Order of the Board)

Place:Vijayawada
Date:08-11-2023

Sd/- K.Karthik,
Chief Executive Officer
Peoples Mutually Aided Cooperative Credit Society Limited, Vijayawada.

ఉచితంగా న్యాయ సేవలు : జిల్లా జడ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు నుండి గాంధీ సెంటర్ వరకు గురువారం ఉదయం ర్యాలీ నిర్వహించరు ఈ సందర్భంగా జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయ సేవలు అర్హులైన వారు ఉచితంగా పొందవచ్చని ప్రతి ఒక్కరు న్యాయ సేవలు ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు ఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం జూనియర్ సివిల్ జడ్జి లు తిరుమలరావు రియాజ్ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జునరావు జిల్లా కోర్టు పిపి రంగా పిపి మట్ట ప్రసాదు లాయర్లు బొందలపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

రైల్వే వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కాంస్య పతకం సాధించారు. ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు ముంబైలో జరుగుతున్న ఆల్ ఇండియా రైల్వే వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఇందులో విజయవాడలో కమర్షియల్ విభాగంలో అమెనైట్స్ డిపోలో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వి.చిన్నం నాయుడు దక్షిణ మధ్య రైల్వే వెయిట్‌లిఫ్టింగ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. గురువారం జరిగిన 55 కిలోల విభాగంలో ఆయన కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్నాచ్‌లో 85 కిలోలు, క్లీన్, జెర్క్‌లో 100 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్, ఏడిఆర్ఎమ్స్ డి.శ్రీనివాసరావు(ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎమ్. శ్రీకాంత్, (ఆపరేషన్స్), సీనియర్ డిఎస్సీ, డివిజనల్ స్పోర్ట్స్ అధికారి వల్లేశ్వర.బి తొక్కల, సీనియర్ డిసిఎం వావిలపల్లి రాంబాబు ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు చిన్నం నాయుడుని అభినందించారు.

ప్రజలందరికీ రక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ప్రజలందరికీ రక్ష, ఆరోగ్య సురక్ష అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప లక్ష్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 34,38,49,56 డివిజన్ లలో 4 సచివాలయల పరిదిలో గురువారం నాడు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ముందుగా వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి, తర్వాత వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ దేశంలోనే వైద్యాన్ని ఇంటి ముంగిట్లోకి తెచ్చిన గొప్ప మానవతావాది జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ రోజు 4 సచివాలయల పరిదిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల, బుల్లా విజయ్ కుమార్, వాసా బాబు, రబ్బానీ, గురు నాయుడు, బోమ్మ మధు, పాశం శివ, కటన్ కరిముల్ల, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, నగర పాలక సంస్థ అధికారి ఓబెశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం ఎయిర్‌పోర్టు కారిడార్ పనులు కమిషనర్ తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గన్నవరం ఎయిర్పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులను నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల నాణ్యతలో ఏవిధమైన రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు నుండి గన్నవరం వరకు జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్‌ను ఆకర్షణీయంగా కనిపించేలా చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఫూట్‌పాత్‌పై చెత్త లేకుండా పరిసుభ్రంగా ఉంచాలని, జాతీయ రహదారిలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణను అమలు చేసి రోడ్లు, రోడ్ మర్జిన్స్‌లో చెత్త, వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కమీషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, ఈఈలు ఏఎస్ఎస్.ప్రసాద్, ఎఎంహెచ్‌వో సురేష్, సానిటరీ సెక్రటరీ, అమినిటీస్ సెక్రటరీ పాల్గొన్నారు.

In the Court of the V Addl District Judge: at Vijayawada
E.P.No.898/2019 in O.P.105/2013
Between:
M/s. Manappuram Finance Ltd; Rep by its Junior Manager/ Authorised Agent, Vijayawada. - D.H.R.
And
Shaik Baji & another - J.D.Rs
To,
J.D.R. No:1, Shaik Baji, S/o. Mastan, R/o. D.No.5-110, Gosala Post, Penamaluru Mandal, Krishna District.
పై నంబరు E.P.ను D.H.R. డిక్రీ బాకీని వసూళ్ళు జరిపించుకొనే నిమిత్తం J.D.R. No.1 పై దాఖలు చేసుకొనియున్నారు. సదరు J.D.R. No.1కు ఎన్నిసార్లు Order 21 Rule 37 నోటీసులు పంపినను తీసుకొనని కారణంగా శ్రీకోర్టు వారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 22-11-2023వ తేదీన ఉ. 10-30ని॥లకు J.D.R. No.1 స్వయంగాగాని, అడ్వకేటుగారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెల్పుకొనవలెను.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
కొటారి శ్రీనివాసరావు,
అడ్వకేట్ ఫర్ డి.హెచ్.ఆర్.,
పటమట, విజయవాడ.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
muthoot HOUSING FINANCE
రిజిస్టర్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రిసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, అధీకృత అధికారి Email Id: authorised.officer@muthoot.com, సంప్రదించు వ్యక్తి - ఓంకారేష్ జి - 9902067892

బహిరంగ నోటీసు - ఆస్తి యొక్క వేలం కమ్ విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల యొక్క విక్రయం
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని అధికారాలను ఉపయోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'కంపెనీ'గా చదువబడునది) యొక్క అధీకృత అధికారి ఈ కింద పేర్కొన్న కస్టమర్ల (ఇకమీదట 'రుణగ్రహీతలు'గా చదువబడువారు) కు మంజూరు చేసిన హౌసింగ్ రుణ సౌకర్యాలకు సంబంధించి హామీగా పెట్టిన ఈ కింద పేర్కొన్న ఆస్తులను (ఇకమీదట హామీగా పెట్టిన ఆస్తులుగా చదివేది) స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఈ కింద పేర్కొన్నట్లుగా రుణగ్రహీతల నుంచి మీరిన బకాయిల చివరి చెల్లింపు జరిగేవరకు భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై ఖర్చులతో రావల్సిన మొత్తం బకాయిలకు సంబంధించి ప్రజల నుంచి సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడం ద్వారా "ఎక్కడ ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదిక/షరతులపై హామీగా పెట్టిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు & రుణఖాతా సంఖ్య	స్వాధీన టైప్ & తేదీ	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	రిజర్వు ధర (రూ.)	ఇఎండి ధర (రూ.)
1.	రుణఖాతా సంఖ్య : MHFLPURVIJ 000005003098 1.కొట్టెడ రాజేష్ 2. కొట్టెడ దుర్గ	భౌతిక స్వాధీనత 12-జూన్-2023	09-నవంబరు-2023 నాటికి రూ.31,53,560/-	రూ. 21,00,000/-	రూ. 2,10,000/-

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి (లు) వివరాలు: దగ్గరి డోర్ నెం: 5-66 హద్దుగా కలిగియున్నది, ఇబ్రహీంపట్నం ఎస్‌ఆర్‌ఓ పరిధులు, కృష్ణా జిల్లా, ఇబ్రహీం మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ, గొల్లపూడి గ్రామం, ప్లాట్ నం.49, ఆర్.ఎస్.నం.560లో ఉన్నది. 800 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియా, 150 ఎస్ఎఫ్‌టి ఉమ్మడి ప్రదేశము & 20 ఎస్ఎఫ్‌టి ద్విచక్ర వాహన పార్కింగ్ కలిగి దేవసేన రెసిడెన్సీ యొక్క 3వ అంతస్తులో ఫ్లాట్ నం.402తోపాటు మొత్తం 200 చదరపు గజాల విస్తీర్ణం నుంచి 15 చదరపు గజాల అవిభాజ్య మరియు అనిర్దిష్ట భూమి ఆస్తి యావత్తు. భూమి హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: నర్రా సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి, పడమర: 33' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.48, ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు, ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై

తనిఖీ తేదీ తేదీ & సమయం: 20-నవంబరు-2023 & 21-నవంబరు-2023 ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు
వేలం తేదీ: 29-నవంబరు-2023 ఉ.10.00 నుంచి మ.03.00 & బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 28-నవంబరు-2023
విక్రయం జరుగు ప్రదేశం: విజయవాడ బ్రాంచ్: శ్రీ నివాస్, డి.నం. 57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆస్తులను తనిఖీ చేయవచ్చు. బహిరంగ వేలం యొక్క నిబంధనలు&షరతులు:- 1)విక్రయం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాలకు ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) ఆస్తి ఏదైనా ఉన్నట్లుంతే సదరు రుణ భారాలు సహా "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా" షరతులతో విక్రయించబడును. 3) వేలంలో ఉన్న ఆస్తులను పైన పేర్కొన్న నిర్దిష్ట తేదీ &సమయంలో తనిఖీ చేయవచ్చు. ఆస్తుల తనిఖీ లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, దయచేసి పైన పేర్కొన్న సంప్రదింపు సంఖ్యల్లో సంబంధిత స్థానాల్లోని అధీకృత అధికారులను సంప్రదించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు పై ఆస్తి కోసం రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ)కి గాను "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"కు పేరిట ముంబయిలో చెల్లుబాటయ్యే డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీల్డ్ కవర్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. 4) ఉద్దేశిత బిడ్డర్ ఆఫర్ డాక్యుమెంట్‌లతో పాటు ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డ్ కాపీని మరియు బిడ్డర్ గుర్తింపు రుజువు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస రుజువు మొదలైనవాటిని కూడా జత చేయాలి. 5) ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించడం జరగదు. 6) వేలంలో పాల్గొనే బిడ్డర్లు నిర్ణయించిన రిజర్వు ధరకు అదనంగా తమ ఆఫర్‌ను రూ.10000/- గుణిజాలలో పెంచుకునేందుకు అనుమతించబడతారు. 7) పేర్కొన్న ఆస్తులకు సంబంధించి అన్ని బకాయిలు మరియు అవుట్‌గోయింగ్‌లు అనగా., మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు విక్రయ ధ్రువీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు భరించవలెను. 8) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత పనిదినాలలోపు (ఇప్పటికే చెల్లించిన 10% ఇఎండీ మొత్తం సర్దుబాటు చేసిన తర్వాత) తుది బిడ్ మొత్తంలో 25% చెల్లించవలసి ఉంటుంది. విఫలమైన యెడల ధరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవల్సి ఉంటుంది. 9) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధ్రువీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. 10) అధీకృత అధికారి తన అభీష్టానుసారం ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నోటీసు యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి తన హక్కును కలిగి ఉంటారు. 11) ఒకవేళ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను పైన పేర్కొన్న వేలం తేదీకి చెల్లించినట్లయితే ఆస్తి విక్రయించబడదు మరియు ఎం/ఎస్. ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై ఎటువంటి బాధ్యత / దావా లేకుండా ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు వారికి తిరిగి ఇవ్వబడతాయి. 12) హామీగా పెట్టిన ఆస్తిని విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. 13) ఏ కారణం చేతనైనా పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం వేలం జరగనట్లయితే సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం జరిపించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చునని గమనించవలసిందిగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.
ఈ నోటీసు తేదీ నుండి పైన పేర్కొన్న రోజుల్లోగా తాజా వర్తించే వడ్డీ మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తం బకాయిలను పూర్తి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ సర్ఫేసీ చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6)&9 కింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకి చట్టబద్ధ 15 రోజుల నోటీసు జారీ చేయడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుంది. 15 రోజుల వ్యవధిలో ఆస్తి నుండి చార్టి చేయబడని వారి సామాన్లుదస్తువులను తొలగించవలసిందిగా రుణగ్రహీతలను అభ్యర్థించడమైనది. లేకుంటే అది పూర్తిగా వారి బాధ్యత మరియు ఖర్చుపై ఆస్తి నుండి తొలగించబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 10-నవంబరు-2023 | సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

వన్‌ప్లస్ ఎక్స్‌క్లూజివ్ ఆన్‌లైన్ సేల్స్‌ను నిరాకరించిన ఓఆర్‌ఏ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : సౌత్ ఇండియన్ ఆర్గనైజ్డ్ రీటైలర్స్ అసోసియేషన్ (ఓఆర్‌ఏ) వన్‌ప్లస్ యొక్క ఎక్స్‌క్లూజివ్ ఆన్‌లైన్ సేల్ అప్రోచ్‌పై బలమైన నిరాకరణను వ్యక్తం చేసినట్లు ఓఆర్‌ఏ అధ్యక్షుడు టీఎస్ శ్రీధర్ తెలిపారు. భారతదేశం అంతటా 4500 రిటైల్ అవుట్‌లెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ గొడుగు సంస్థ, వన్‌ప్లస్ వారి వన్‌ప్లస్ ఫోల్డ్ మోడల్‌తో ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లోకి వెళ్లాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. ప్రత్యేకమైన ఆన్‌లైన్ లభ్యత కస్టమర్‌లకు వారి ఇష్టపడే అవుట్‌లెట్‌ల నుండి ఉత్పత్తులను కొనుగోలు చేసే స్వేచ్ఛను నియంత్రిస్తుంది, కొనుగోలు చేయడానికి ముందు ఉత్పత్తిని భౌతికంగా అంచనా వేసే వారి సామర్థ్యాన్ని అడ్డుకుంటుందనీ వివారించారు. బ్రాండ్ విజయానికి గణనీయంగా దోహదపడిన మెయిన్‌లైన్ రిటైల్ ఛానెల్ యొక్క ప్రయత్నాలను గుర్తించాలన్నారు. అన్ని ఛానెల్‌లలోని కస్టమర్‌ల ఎంపికలు ప్రాధాన్యతలను గౌరవించే న్యాయమైన, సమగ్రమైన విక్రయ వ్యూహాన్ని నిర్ధారించడానికి సహకారంతో పని చేయాలని ఓఆర్‌ఏ వన్‌ప్లస్ ని పిలుస్తుందన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ టీటీ చాంపియన్‌షిప్‌లో జిల్లాకు పతకాలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈనెల 4 నుంచి 6 వరకు గుంటూరులోని జీఈఎం పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో నగర క్రీడాకారులు పలు విభాగాలలో పతకాలు సాధించారు. అండర్ 14 బాలుర విభాగంలో ఎన్.ఋషిల్ రజత పతకం, బీ. హర్షిత్ కాంస్య పతకాలు సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో పి సత్య బంగారు పతకం సాధించాడు. అండర్ 17 బాలికల విభాగంలో పి. స్నాహిత రజత పతకం, ఎం తన్వి కాంస్య పతకాలు సాధించారు. అండర్ 14 టీం భాగంలో హర్షిత్,రుషీల్ జోడి బంగారు పతకాన్ని సాధించగా, బాలికలకు భాగంలో ఐశ్వర్య, ఉజ్వల జోడి కాంస్య పతకం సాధించారు. అండర్ 17 టీం భాగంలో బాలికల విభాగంలో స్నాహిత , తన్వి జోడి బంగారు పతకాన్ని సాధించగా, బాలుర విభాగంలో సత్య, ఉపేందర్ జోడి రజత పతకాన్ని సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులు అందరూ నగరంలోని చెన్నిపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ కోచ్ లు వై దామోదర్ రెడ్డి, భార్గవి వద్ద శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కోచ్ లు వై దామోదర్ రెడ్డి, భార్గవిలు అభినందించారు.

ప్రెస్టీజ్ ఉత్పత్తులు, డీలర్లు స్టోర్స్ నుండి మాత్రమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ : నకిలీ వాటర్ కంటెయినర్లు, మిక్సర్ గ్రైండర్లను ప్రెస్టీజ్ బ్రాండ్ పేరు కింద అమ్ముతున్నందుకు గాను విజయగణపతి గార్లపాటి స్టీల్స్, పద్మావతి హోమ్ నీడ్స్, ప్రవీణ్ మార్కెటింగ్‌లపై భారతదేశ కిచెన్ ఉపకరణాల తయారీలో అగ్రగామిగా ఉన్న టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్, పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ టౌన్ కమిషనరేట్‌లో ఈ ఫిర్యాదు దాఖలైంది. ఆయా సంస్థలు నకిలీ వాటర్ కంటైనర్లు, మిక్సర్ గ్రైండర్ల విక్రయాలు చేస్తున్నాయని ఆరోపించారు. విజయవాడలో వివిధ ప్రాంతాలలో నకిలీ వాటర్ కంటైనర్లు, మిక్సర్ గ్రైండర్లను విక్రయిస్తున్నారని, ఈ దుకాణాల్లో మొత్తం 11 నకిలీ వాటర్ కంటైనర్లు, బ్రాండ్ పేరుతో 3 ఖాళీ బాక్సులు, 34 నకిలీ మిక్సర్ గ్రైండర్లు ఉన్నాయని గుర్తించినట్టు చెప్పారు. ప్రెస్టీజ్" బ్రాండ్ పేరు కలిగిన ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా టీటీకే ప్రెస్టేజ్ ప్రతినిధులు కోరారు.

కరాటేలో కేబీఎన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో కేబీఎన్ కళాశాల యుజీసీ ఉమెన్ స్టడీస్ కరాటే శిక్షణా విభాగం విద్యార్థులు పలు బహుమతులను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. తమ కళాశాల ఆవరణలో కళాశాల, పాఠశాల విద్యార్థినులకు ఉచిత కరాటే శిక్షణా కార్యక్రమాన్ని గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. జేకే గోజు ర్యూ కరాటే అకాడమీ నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాప్ రైల్వే ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో ఇటీవల జరిగిన పోటీల్లో పలు బహుమతులను పొందినట్లు పేర్కొన్నారు. అందులో తమ విద్యార్థి ఎం దాక్షాయణి, టీ హాసిని కటా విభాగంలో ద్వితీయ స్థానం,జీ దర్శిక, కే లాలిత్యలు తృతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు వివరించారు.

నయారా ఎనర్జీ నుంచి సబ్ కి జీత్ గ్యారెంటీడ్ పథకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ డౌన్‌స్ట్రీమ్ ఎనర్జీ కంపెనీ అయిన నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు ప్రత్యేకమైన, రివార్డింగ్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో తమ వార్షిక ప్రత్యేక పండుగ పథకం 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి కస్టమర్ ప్రత్యేక పండుగ సీజన్‌ను ఆస్వాదించడమే కాకుండా రూ. 200 అంతకంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.1000 వరకు హామీ ఇవ్వబడిన ఇంధన వోచర్‌లను కూడా అందుకుంటారు. ఇంధన వోచర్‌లతో పాటు, కస్టమర్‌లు స్మార్ట్‌ఫోన్‌లు, టూవీలర్‌ల నుండి కార్ల వరకు అనేక రకాల వస్తువులతో సహా ఆకర్షణీయమైన బహుమతులను గెలుచుకునే అవకాశం కూడా ఉంటుంది.

బిఎఫ్‌సిఎమ్ కోసం అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ భారతీయ ఎగుమతిదారులు సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్‌లో భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే, సైబర్ మండే (బిఎఫ్‌సిఎమ్) సేల్ ఈవెంట్‌ల సందర్భంగా మిలియన్ల సంఖ్యలో మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ప్రకటించింది. ఈ సంవత్సరం, వినియోగదారులకు గత సంవత్సరం ఈవెంట్ కంటే షాపింగ్ చేయడానికి ఎక్కువ రోజులు అందుబాటులో ఉంటాయి. భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ వెబ్‌సైట్‌లలో 50 వేల కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు. ఇవి ఈనెల 17న ప్రారంభమై 27న ముగిసే సేల్ లో అందుబాటులో ఉంటాయి. అనేక రకాల ఉత్పత్తులను భారతదేశవ్యాప్తంగా ఎగుమతిదారుల వద్ద కనుగొని ఆనందించగలరు.

ఎంపీ బాలసౌరికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక మల్కా పట్నంలోని శుభం కన్వెన్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన మెగా లోన్ల కార్యక్రమంలో బందురు నియోజకవర్గం లోని యాదవకుటుంబాలకు రొండి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మన మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాల సౌరి సహకారంతో బ్యాంకు వారితో సంప్రదించి 35 మందికి డైరీ ఫారాలు కి లోన్లు ఇప్పించినారు ఈ సందర్భంగా బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం రొండి కృష్ణకి , వల్లభనేని బాల సౌరి కి ఆయురారోగ్యాలతో కీర్తి ప్రతిష్టలతో మంచి ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని వారుకి వారి కుటుంబ సభ్యులకు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుతూ బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపారు.

రిఫరల్ రోగులకు పూర్తి స్థాయి చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాల ద్వారా గుర్తించిన రిఫరల్ కేసులకు పూర్తి స్థాయిలో చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్స అవసరమయ్యే రోగులకు పటిష్ట ప్రణాళికతో డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, బోధనాసుపత్రులు ద్వారా అవసరమైన చికిత్స అందించేందుకు తీసుకోవాలన్నారు. చికిత్స అనంతరం సక్రమంగా మందులు తీసుకోవడం, సమయానికి డాక్టర్ వద్దకు వెళ్లడం తదితర ఫాలోఅప్ సేవలు అందించేందుకు ఏఎన్ఎం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. రిఫరల్ కేసులను మ్యాప్ చేసిన ఆసుపత్రుల్లో చేర్చి, అవసరమైన చికిత్స అందించేందుకు జిల్లా, మండల, టాస్క్ ఫోర్స్ బృందాలు సమన్వయంతో పనిచేసి చికిత్స విధానాన్ని పర్యవేక్షించాలన్నారు. రోగులకు చికిత్స అందించేందుకు ఆయా ఆసుపత్రులు తగిన ఏర్పాట్లు చేసుకుని, రిఫరల్ కేసుల వివరాలను యాఫ్‌లో నమోదు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు అవసరమయిన రెఫరల్ కేసులకు చికిత్స అందేలా చూడాలని ఆదేశించారు. వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా కళ్లజోళ్ల పంపిణీతో పాటు జీజీహెచ్‌లో క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, డీఎల్ ఏటీవో డా.ఉషారాణి, డీఐవో డా.అమృత, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి డాక్టర్ మోతిబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ సుమన్, డా.బాలజీ నాయక్, డా.విద్యాసాగర్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీలో ఎంఎస్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్ర ప్రజల సంక్షేమమే టిడిపి లక్ష్యంగా ఉందని పశ్చిమ నియోజకవర్గం టిడిపి నాయకులు ఎం ఎస్ బిగ్ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) ఆదేశాల తో ఎం ఎస్ బిగ్ సారధ్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా 56వ డివిజన్ లో అధ్యక్షులు సందక సురేష్, ప్రధాన కార్యదర్శి పెద్దిన శ్యామ్ సుందర్, క్లస్టర్ ఇంచార్జ్ ధనేకుల వెంకట సుబ్బారావు, యూనిట్ ఇంచార్జ్ షేక్ బడేషా గార్ల ఆధ్వర్యంలో 222, 223, 224, బూత్ ఇంచార్జ్ లతో పాత రాజరాజేశ్వరి పేట కరిముల్లా టీ స్టాల్ నుండి, 6,7 నెంబర్ లైన్లో బాబు షూరిటీ భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎస్ బిగ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఏదైతే ప్రజలు భవిష్యత్తును కోల్పోయారో ఆ భవిష్యత్తుని బాబు భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తామని, ప్రతి గడపకు వెళ్లి వివరించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను ప్రజలకి ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. వైసిపి ప్రభుత్వం కొత్త నాటకాన్ని తెరమీదకి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తెచ్చి. రాష్ట్రంలో ప్రజల్ని ఆరోగ్యవంతంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వం దే అంటూ, వారందరినీ కల్తీ మద్యానికి, గంజాయికి, బానిసలుగా చేసిందని ఎద్దేవా చేశారు. ఈ దారుణమైన పరిస్థితిని కప్పిపుచ్చుకోవడానికి ప్రతి డివిజన్లో జగనన్న సురక్ష అనే కార్యక్రమం చేస్తూ ఉన్నారని తెలిపారు. అదేవిధంగా గతంలో ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి చిట్టినగర్ ప్రచార సభలో మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాసరావు మేము అధికారంలోకి రాగానే పాత రాజేశ్వరి పేట లోని రైల్వే స్థలాల్లో ఉన్నటువంటి ప్రజలు ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేకుండా, ఇక్కడే స్థలాలు కేటాయించి, రైల్వే వారికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయిస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అనేక ఆంక్షలు పెట్టి వచ్చే పథకాలను రద్దు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారఅన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు బడేష , తేనేకుల హరికృష్ణ, లకు శాంతి, గొల్లగానీ అప్పలనాయుడు, కపిరెడ్డి రాజు, ఇస్మాయిల్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, పశ్చిమ మహిళా అధ్యక్షురాలు సుకాసి సరిత, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హబీబ్, జిల్లా అధికార ప్రతినిధి బెవర్ సాయి సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి బూర కనకరావు, తెలుగు యువత కార్యదర్శి సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, ఐటీడీపీ అధ్యక్షులు బెవర రవి, నసీమా,అపర్ణ,జ్యోతి, షకీలా, 52 డివిజన్ కమిటీ సభ్యులు మరియు టీమ్ టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రకు వెళ్లిన నాయకులు కార్యకర్తలు

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రులో అధికార పార్టీ గురువారం సాయంత్రం నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు మొవ్వమండలం నుంచినాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో తరలి

వెళ్లారు. మండలంలోని 21 గ్రామాల నుంచి మోటార్ సైకిల్, కార్లు, ఆటోలు లో వీరందరూ తరలి వెళ్లడంతో మొవ్వ మండల నుంచి పామర్రు వెళ్లే ప్రధాన రహదారి సందడిగా మారింది. గ్రామాలలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులే కాకుండా అధిక సంఖ్యలో యువకులు నినాదాలతో ర్యాలీగా తరలి వెళ్లారు.

పని కల్పించటం ప్రభుత్వ బాధ్యత : ఎంపీడీఓ శేషగిరిరావు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం పొట్టిపాడు, ఎన్.ఎ పేట, పొనుకుమాడు, పెద అవుటపల్లి గ్రామాలలో గ్రామ సభ నిర్వహించబడినది. ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాబోవు ఆర్థిక సం. 2024-2025 సం నకు సంబంధించి ప్రణాళిక మరియు పనులు గుర్తించడం .ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజులు ఉపాధి కల్పించి ఆర్థికంగా పేదరిక నిర్మూలాన లక్ష్యంగా ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియ చేసినారు. గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే పనుల ద్వారా వేతన ఉపాధిని కల్పించడం ద్వారా ప్రజల జీవనోపాధి భద్రతను పెంపొందించడం జరుగుతుంది అని తెల్పినారు సదరు గ్రామ సభలో 203 పనులను అంచనా 20.00 లక్షలు గుర్తించడమైనదని తెల్పినారు.ఈ కార్యక్రమములో పొట్టిపాడు గ్రామ సర్పంచ్ కె.జ్యోతి , ఎన్. ఎ పేట గ్రామ సర్పంచ్ ఎన్ నాగరాజు పొనుకుమాడు గ్రామ సర్పంచ్ అన్నే సుబ్బలక్ష్మి పెద అవుటపల్లి గ్రామ సర్పంచ్ బి.తిరుపతమ్మ , మరియు పాలకవర్గ సభ్యులు , ఎం.పి.టి.సి సభ్యులు , ఎ.పి.ఓ శ టి.వెన్నెల , టి.ఎ లు , ఫీల్డ్ అసిస్టెంట్స్, సినియర్ మేట్లు గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహరథసారధులు, సచివాలయ కన్వీనర్లు, పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సమావేశం

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలుపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు మరియు ట్రేడర్స్ తో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటివరకు కోల్డ్ స్టోరేజ్ ల వద్ద మిర్చి కొనుగోలు జరిగేదని, రైతులు తమ పంటను కోల్డ్ స్టోరేజ్ వద్ద నిల్వ చేసుకుంటూ అ ట్రేడర్స్ కు అమ్ముకునే వారిని చెప్పారు. కొంతమంది మధ్యవర్తులు, దళారుల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చేదని ఇటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలోనే మిర్చి కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టే విధంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తద్వారా వ్యవసాయ మార్కెట్ యార్డుకు చెస్ రూపంలో ఆదాయం రావడంతో పాటు లైసెన్సు కలిగిన వ్యాపారులు మాత్రమే మిర్చి కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టడం వలన రైతుల పంట సొమ్ముకు గ్యారెంటీ ఉంటుందన్నారు. ట్రేడర్స్ కు, కోల్డ్ స్టోరేజ్ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దీపావళి అనంతరం మిర్చి కొనుగోలు ను మార్కెట్ యార్డు పరిధిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏడియం మంగమ్మ, డిడి లావణ్య, కంచికచర్ల- నందిగామ -జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల సెక్రటరీలు, వైస్ చైర్మన్ నల్లమిల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే యువతకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : రంగన్న గూడెంలో జరిగిన తెలుగు యువత సమావేశంలో వెల్లడించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న అంధపాలనతో రాష్ట్ర జనాభా లో కోటిన్నరకు పైగా ఉన్న యువత భవిష్యత్తు అంధకారంగా మారిందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. నిన్న రాత్రి రంగన్న గూడెం లో గన్నవరం తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్ ఆధ్వర్యంలో గ్రామ తెలుగు యువత నూతన కమిటీని ఎన్నుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. వైసిపి పాలనలో ఈనాలుగు సంవత్సరాల్లో ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన రూ. 3000 నిరుద్యోగ భృతిని జగన్ రెడ్డి రాగానే రద్దు చేశారని,తెలుగుదేశం పార్టీ హయంలో ఐదు ఏళ్లలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని,స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 64,000 మందికి ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి ఐటీ కంపెనీలు తరిమేసి స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొసరాజు నాగ సాయిరాం మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వస్తే 2.3 లక్షల ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన మాటలు నీటిమాటలుగా మారాయి అన్నారు. ఈ సమావేశంలో రంగన్నగూడెం గ్రామ యువత కమిటీ నూతన అధ్యక్షులుగా కొలుసు వెంకట రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఆళ్ళ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తిన గంగాధర్, కోశాధికారిగా యడవల్లి నిరంజన్ రావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత కోఆర్డినేటర్ కంభంపాటి బాల నరేష్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కసుకుర్తి వేణుబాబు,ఎంపిటిసి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి అర్జున రావు,పల్లగాని వీరాంజనేయులు, పుసులూరు పూర్ణ వెంకటప్రసాద్, కాత్రు పాపారావు, కొలుసు గంగాజలం, నెరుసు తాతయ్య, కనకవల్లి శేషగిరిరావు, దేవరకొండ శ్రీనివాసరావు, మందపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం మర్మతులకు రూ.1లక్ష విరాళం

విశాలాంధ్ర-గుడివాడ : కన్నవారిని మర్చిపోకుండ వారి పేరు మీద దేవలయల మర్మత్తులకు కర్రే కుటుంబ సభ్యులు వితరణ అందిచడం అభినందనీయమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. గురవారం రూరల్ మండలంలోని బిళ్ళపాడు గ్రామంలోని ఆర్‌సియం చర్చి మర్మత్తుల నిమిత్తం కర్రే నాగమణి, అమె కుమారులు కర్రే వెంకటగిరి, సుధీరులు తండ్రి కర్రే.సుబ్బారావు, సోదరుడు కర్రే విజయ్‌కుమార్‌ల జ్ఞాపకర్థం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రూ. 1లక్ష రూపాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, నాయకులు మెండు జోజిబాబు, నాగశాస్త్రీ, వీరనాంచారయ్య ఆర్‌సియం సంఘ పెద్దలు శ్రీను, బెంజిమాన్, ప్రమోద్ పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణానికి వితరణ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగు అభివృద్ధి పనులు నిమిత్తము (ఐదు అంధస్తుల రాజగోపురం నిర్మాణం కోరకు) తోట దుర్గప్రసాద్, అయన కుమారుడు కోడలు తోట శ్రీరామ్, అనురాధ దంపతులు రూ.50వేలు అందజేశారు. గురువారం స్థానిక శ్రీభీమేశ్వరస్వామి దేవస్థానంలో ఈ మేరకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హారిరాంబాబు, సభ్యులు తుంపుడి నాగవెంకటసాంబశివరావు, జోగా సూర్యప్రకాష్, ఇఓ షణ్ముకం నటరాజన్‌కు 50వేల చెక్కును అందజేశారు.